రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతి

మొయినాబాద్, జనవరి 8 : మొయినాబాద్‌లోని చందానగర్ గేట్ నుంచి కవేలిగూడ చౌరస్తా వరకు ఆర్‌అండ్‌బీలోకి మారిన రోడ్డు విస్తరణ కోసం నిధులు మంజూరు చేయాలని బుధవారం రోడ్డు అండ్ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని స్థానిక నేతలు కోరారు. చేవెళ్లలో నిర్వహించిన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనడానికి మొయినాబాద్ మీదుగా వెళ్లిన మంత్రి కోమటిరెడ్డిని మొయినాబాద్ మండల కాంగ్రెస్ నేతలు ఆపి రోడ్డు నిర్మాణం నిధుల కోసం వినతి పత్రం అందించారు. వీరి వెంట గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు షాబాద్ దర్శన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాణెయ్య, నాయకులు రాములు, రాంరెడ్డి, మహేందర్‌ముదిరాజ్, వెంకట్‌రెడ్డి, ఆర్ యాదయ్య, రమేశ్, గణేశ్‌గౌడ్, సత్యనారాయణ, బాబు పాల్గొన్నారు.

బీజాపూర్ రహదారి రోడ్డు పనులు చేపట్టాలి

చేవెళ్లటౌన్ : మండల కేంద్రంలో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం, గోదామును ప్రారంభించేందుకు రోడ్లు, భవనాల శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమారు విచ్చేశారు. బుధవారం చేవెళ్ల బీజాపూర్ రహదారిపై రోజుకో ప్రమాదం జరుగుతుందని, బీజాపూర్ రహదారి రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని చేవెళ్లకు చెందిన అఖిల పక్షనాయకులు చేవెళ్ల పట్టణ కేంద్రంలో మంత్రులకు వినతి పత్రం అందజేశారు. రోడ్డు పనులకు సంబంధించిన కాంట్రాక్టర్ కృష్ణారెడ్డితో మాట్లాడడం జరిగిందని మంత్రి తెలిపినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో అఖిల పక్షనాయకులు, బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు విఘ్నేశ్, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు మార్గదర్శకంగా ఉండాలి

శిక్షణలో పాల్గొన్న షాబాద్ మండల ఉపాధ్యాయులు

షాబాద్, జనవరి 8: ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలని వెల్‌స్పన్ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ సురేఖ అన్నారు. వెల్‌స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఫౌండేషన్ సహకారంతో షాబాద్ మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కన్హాశాంతివనంలో బుధవారం ఆమె ప్రారంభించారు. నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాల గురించి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలని, చక్కటి నాయకత్వ లక్షణాలు కలిగి ఉండి విద్యార్థుల భవితను తీర్చిదిద్దాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు 20మందికి పైగా ఉపాధ్యాయులు పాల్గొని, వివిధ రకాలైన భాగస్వామ్య, కృత్యాధార పద్ధతుల ద్వారా శిక్షణాంశాలు నేర్చుకున్నారు. కార్యక్రమంలో వెల్‌స్పన్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ భద్రయ్య, శిక్షణ ఫౌండేషన్ ట్రైనర్స్ కాశీనాథ్, అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

మంచాల, జనవరి 8: తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గిరిధర్‌గౌడ్‌ను బుధవారం మంచాల మండలం ఆరుట్ల జిల్లా పరిషత్ పాఠశాలలో ఆయనను మండల విద్యావనరుల కేంద్రంలో పని చేస్తున్న సీఆర్‌పీలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు గిరీశ్‌కుమార్, జగదీశ్, సత్యనారాయణ, యాదయ్య, కన్నయ్య పాల్గొన్నారు.

నక్షా రోడ్డు కబ్జాపై ఫిర్యాదు

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మొయినాబాద్, జనవరి 8 : మండల పరిధిలోని పెద్దమంగళారం గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం చిన్నషాపూర్ నుంచి అమీర్‌గూడ మీదుగా మొయినాబాద్ వరకు నక్ష రోడ్డును ఓ రియల్ వ్యాపారి కబ్జా చేసి.. రోడ్డుకు ఇరువైపులా ఉన్న హరితహారం మొక్కలను తొలగించారని చిన్నషాపూర్ గ్రామస్తులు బుధవారం తహసీల్దార్ గౌతంకుమార్‌కు ఫిర్యాదు చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ప్రవీణ్‌గౌడ్, నరేందర్, కృష్ణారెడ్డి, మాధవగౌడ్, రాంరెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన అవసరం

చేవెళ్లటౌన్, జనవరి 8: విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలని రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ, చేవెళ్ల డివిజన్ ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ బాలాజీ

పారదర్శకంగా హద్దులు నిర్ధారిస్తాం

సాంకేతిక పరిజ్ఞానంతో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల ఏర్పాటు
హైడ్రా కమిషనర్ రంగనాథ్
తుర్కయాంజాల్ మాసబ్ చెరువు పరిశీలన

తుర్కయాంజాల్, జనవరి 8 : సాంకేతిక పరిజ్ఞానంతో మాసబ్ చెరువు, జిలావర్‌ఖాన్ చెరువులకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను నిర్ణయిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాసబ్ చెరువు, జిలావర్ ఖాన్ చెరువును బుధవారం ఆయన పరిశీలించారు. మాసబ్ చెరువును ఆనుకొని సర్వే నంబర్ 205లోని 12 ఎకరాల భూమికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆదిత్యనగర్ కాలనీలోని నిర్మాణాలను పరిశీలించి కాలనీ వాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు ఎన్నో సంవత్సరాల క్రితం తాము ఇండ్లు కట్టుకున్న ప్రాంతంలో నీళ్లు లేకపోవడంతో ఇండ్ల నిర్మాణం చేపట్టామని, చెరువులోకి మురుగునీరు వచ్చి చేరుతుండడంతో తమ కాలనీల్లోకి నీళ్లు వచ్చాయని రంగనాథ్‌కు తెలియజేశారు. అదే విధంగా చెరువు అలుగు ఎత్తు పెంచడం వలన కూడా తమ ఇండ్లలోకి నీరు రావడానికి కారణం అని కాలనీ వాసులు హైడ్రా కమిషనర్‌కు తెలియజేశారు. ప్రభుత్వం తమ ఇండ్ల జోలికి రాకుండా తమకు న్యాయం చేయాలని కాలనీవాసులు ఆయనను కోరారు. అనంతరం ఆయన సర్వే నంబర్ 137లో చెరువు శిఖం భూమిని కబ్జా చేస్తూ వేసిన మట్టి రోడ్డును పరిశీలించారు. వెంటనే అధికారులు రోడ్డును తొలగించడం లేదా రోడ్డును మధ్యలో తవ్వి చెరువు నీరు అవతలి వైపునకు పోయేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదే విధంగా జిలావర్ ఖాన్ చెరువును పరిశీలించిన ఆయన

తుర్కయాంజాల్ మాసబ్ చెరువును పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

ఇంజాపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆనుకొని ఉన్న కాలువను ఆయన పరిశీలించి కాలువ లోతును పెంచి నీళ్లు నిల్వకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. పూర్తి సాంకేతిక పరిజ్ఞానం, డాటాతో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను నిర్ధారణ చేస్తామని తెలిపారు. ఎఫ్‌టీఎల్ మారడానికి గల కారణాలు స్పష్టంగా తెలుసుకుని ఎఫ్‌టీఎల్ నిర్ధారణ పారదర్శకంగా నిర్ణయించి ఎవరికీ అన్యాయం జరుగకుండా చూస్తామన్నారు. మాసబ్ చెరువు, జిలావర్ ఖాన్ చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల సర్వే చేసి 3 నెలల్లో నిర్ధారణ చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో హైడ్రా అడిషనల్ డైరెక్టర్ పాపయ్య, తహసీల్దార్ హేమమాలిని, విచారణాధికారి బాచిరెడ్డి, పీఆర్‌వో వేణు, ఇరిగేషన్ డీఈ చెన్నకేశవరెడ్డి, ఏఈ వంశీ, అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి, తుర్కయాంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, డీఈ భిక్షపతి, సర్వేయర్ జ్యోతి, హైడ్రా అధికారులు బృందం పాల్గొన్నారు.

మా ఇళ్లను మాత్రం కూల్చొద్దు సార్..

తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించిన నేపథ్యంలో తమ ఇండ్లను కూల్చొద్దని స్థానిక మహిళ సరిత హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు మాత్రమే ఆదిత్య నగర్‌లో ఇండ్ల నిర్మాణం చేసుకున్నారని, ప్లాట్లను కొనుగోలు చేసి ఇండ్ల నిర్మాణం చేపట్టిన సమయంలో కాలనీలో నీళ్లు లేవని తెలిపారు. 2020 సంవత్సరంలో కురిసిన భారీ వర్షాలకు మాసబ్ చెరువులోకి అధికంగా నీరు చేరి ఆదిత్య నగర్ కాలనీలో పలు ఇండ్లలోకి నీళ్లు వచ్చాయి క్రమేపీ నీటి శాతం తగ్గిన చెరువులోకి వస్తున్న మురుగునీరుతో మా కాలనీలోకి నీరు వస్తుందని తెలిపారు. హైడ్రా అధికారులు మాత్రం తమ ఇండ్ల జోలికి రాకుండా తమకు న్యాయం చేయాలని ఆమె హైడ్రా కమిషనర్‌ను కోరారు.

సర్వేచేసి నివేదికివ్వండి

పెద్దఅంబర్‌పేట, జనవరి 8: మున్సిపాలిటీ పరిధి పసుమాముల గ్రామంలోని రాయన్ చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం పరిశీలించారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలో చేపల చెరువు వేసి, పెంపకం చేపడుతున్నట్టు ఇటీవల హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి కమిషనర్ రంగనాథ్ చెరువును పరిశీలించారు. నిబంధనల ప్రకారం చెరువును సర్వే చేసి హద్దులను నిర్ధారించి, నివేదికను అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట హైడ్రా నుంచి విచారణ అధికారి బాచిరెడ్డి, డీఎస్పీ పాపయ్య, డీఈ నాగరాజ్, ఎమ్మార్వో హేమామాళిని, ఇరిగేషన్ డీఈ చెన్నకేశవరెడ్డి, ఏఈ వంశీధర్, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ సర్వేయర్ జ్యోతి తదితరులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కడ్తాల్, జనవరి 8: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. అనంతరం అసంపూర్తిగా ఉన్న ఎంపీడీవో భవనాన్ని ఆయన పరిశీలించారు. భవనంలో పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను నాయకులు కోరారు. అనంతరం పీఆర్టీయూ సంఘం నాయకులతో కలిసి ఆయన నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. అదే విధంగా తలకొండపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గీత, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ ముంతాజ్, ఎంపీడీవో సుజాత, హౌసింగ్ శాఖ పీడీ డీసీ నాయక్, డీఈఈ సురేశ్, ఏఈ శ్రీనివాస్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు రాధాకృష్ణారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, బీచ్యానాయక్, హన్మానాయక్, వేణుగోపాల్, శేఖర్, శంకర్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

ఆమనగల్లు : మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డుల్లో 58 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్లు, రూ.25 లక్షలతో నిర్మించనున్న అంతర్గత మురుగు

ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అధికారులు, నాయకులు

కాల్వల నిర్మాణానికి బుధవారం మున్సిపల్ కార్యవర్గంతో కలసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 15 వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గీతనర్సింహ, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు దివ్య, రాధమ్మ, యాదమ్మ, జ్యోతి, చెన్న కేశవులు, లక్ష్మణ్, కృష్ణయాదవ్, విక్రంరెడ్డి, విజయ్‌కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్లు శ్రీశైలం, పాండురంగయ్య, అంజయ్య, కేఎన్ఆర్ సేవా దళం అధ్యక్షుడు బాబా, వివిధ పార్టీల మండల, పట్టణ అధ్యక్షులు జగన్, మానయ్య, శ్రీకాంత్‌సింగ్, కమిషనర్ వసంత, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ శ్రేణులు

హామీల అమలులో సర్కార్ విఫలం

మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కడ్తాల్, జనవరి 8: ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి భగీరథ్‌జీ విమర్శించారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడికి నిరసనగా, బుధవారం మండల కేంద్రంలోని హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై బీజేపీ శ్రేణులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలపై ప్రజల దృష్టిని మళ్లించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని మండిపడ్డారు. హామీలను అమలు చేయాలని ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ పార్టీ భౌతిక దాడులకు దిగుతుందని విమర్శించారు. బీజేపీ కార్యాలయంపై దాడులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సాయిలాల్‌నాయక్, నాయకులు లక్ష్మణ్‌నాయక్, యాదగిరి, శ్రీశైలంగౌడ్, వెంకటేశ్, రాందాస్‌నాయక్, నరేశ్, ప్రేమ్‌నాయక్, రాములు, రాంచందర్, మునేశ్, శ్రీకాంత్, మధు పాల్గొన్నారు.

పండుగలు సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీకలు

షాబాద్, జనవరి 8: పండుగలు సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీకగా నిలువాలని ఒలింపిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జాయింట్ సెక్రటరీ విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు ఎంఈవో లక్ష్మణ్‌నాయక్‌తో కలిసి నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, హోప్ ఫౌండేషన్ సభ్యులు మల్లికార్జున్, షఫీ, రాకేశ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాలలో చోరీ

మొయినాబాద్, జనవరి 8: గుర్తు తెలియని దుండగులు ఓ విద్యా సంస్థలో భారీ చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి జరిగింది. సీఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని హిమాయత్‌నగర్ రెవెన్యూలోని విద్యాజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలోని లాకర్‌లోని రూ.15.24 లక్షలు దుండగులు కిటికీ గ్రిల్స్ తొలగించి నగదును అపహరించారు. కళాశాల సిబ్బంది ఆఫీస్‌కు వచ్చి చూసే సరికి డబ్బులు ఉన్న లాకర్ తెరచి ఉండగా అందులో డబ్బులు మాయం అయ్యాయి. దీంతో కళాశాల యాజమాన్యం ఫిర్యాదు చేయడంతో దుండగుల ఆనవాళ్ల కోసం పోలీసులు, సీసీఎస్ పోలీసులను రంగంలోకి దిగి సీసీ పుటేజ్‌లను సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

సీపీఐ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

చేవెళ్లటౌన్, జనవరి 8: సీపీఐ 100 వసంతాల ఉత్సవాలు జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో సీపీఐ జనరల్‌బాడి సమావేశం నిర్వహించారు. అంతకుముందు సీపీఐ 100 సంవత్సరాల చరిత్రకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని చేవెళ్ల, ఎల్బీనగర్ ప్రాంతాల్లో భారీ బహిరంగ సభలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 28వ తేదీన నిర్వహించే సీపీఐ జనరల్ బాడీ సమావేశానికి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పర్వతాలు, సీపీఐ జిల్లా రైతు సంఘం కార్యదర్శి ప్రభులింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు సత్తిరెడ్డి, శ్రీనివాస్, జంగయ్య, మంజుల ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

షాబాద్, జనవరి 8: మండల పరిధిలోని కుర్వగూడ గ్రామంలో షాద్‌నగర్ పట్టణానికి చెందిన అగర్వాల్ కంటి దవాఖాన వైద్యులు బుధవారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 60మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కుర్వగూడ మాజీ సర్పంచ్ సంధ్యమల్లికార్జున్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మల్లికార్జున్‌గౌడ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

చించోడ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

సంపూర్ణ మద్యనిషేధంపై హర్షం
సీఐ విజయ్‌కుమార్

షాద్‌నగర్‌రూరల్, జనవరి 8: ఫరూఖ్‌నగర్ మండలంలోని చించోడ్ గ్రామంలో గ్రామస్తులందరూ ఏకతాటిపై సంపూర్ణ మద్యనిషేధానికి నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని సీఐ విజయ్‌కుమార్ అన్నారు. చించోడ్ గ్రామాన్ని బుధవారం ఆయన సందర్శించి గ్రామస్తులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చించోడ్ గ్రామంలో మద్యం అమ్మినా, కొన్నా వారిపై జరిమానాలు విధించేలా గ్రామస్తులు నిర్ణయాలు తీసుకోవడంతో పాటు పట్టించినవారికి ప్రోత్సాహక నగదును అందజేయడం అభినందనీయమన్నారు. అదే విధంగా గ్రామాల్లో సీసీ కెమెరాలను తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇందు కోసం రూ.75వేల విరాళాలను సేకరించారు. అనంతరం సీఐను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఐ విజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న చించోడ్ గ్రామస్తులు

వృద్ధుడి అస్తిపంజరం లభ్యం

లక్ష్మయ్య అస్తిపంజరాన్ని స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

ఆదిబట్ల, జనవరి 8: మూడు నెలల క్రితం అదృశ్యమైన ఓ వృద్ధుడు ఫారెస్ట్ ప్రాంతంలో బుధవారం అస్తి పంజరంగా లభ్యమయ్యాడు. ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీ పటేల్‌గూడ గ్రామానికి చెందిన యంజాల లక్ష్మయ్య(70) మూడు నెలల క్రితం ఇంటి నుంచి వెళ్లాడు. మళ్లీ తిరిగి రాక పోవడంతో తమకు తెలిసిన వారి ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. వృద్ధుడి కుటుంబ సభ్యులు ఆదిబట్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. బుధవారం బొంగుళూరు సమీపంలో ఓ గొర్రెల కాపరి ఫారెస్ట్ ప్రాంతంలో అస్తి పంజరాన్ని చూసి పోలీసులకు సమాచారం అందజేశాడు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్‌టీంతో వివరాలు సేకరించారు. అక్కడికి వచ్చిన మృతుడి కుటుంబ సభ్యులు గుర్తించి లక్ష్మయ్య అస్తిపంజరంగా గుర్తించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

డ్రమ్ సీడర్ పద్ధతిపై అవగాహన

డ్రమ్ సీడర్ పరికరాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

యాచారం, జనవరి8: మండల పరిధిలోని తమ్మలోనిగూడ గ్రామంలో పన్నీరు వెంకటేశ్ అనే రైతు డ్రమ్ సీడర్ పద్ధతిలో చేపట్టిన వరిపంట సాగును మండల వ్యవసాయాధికారులు బుధవారం పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి రవినాథ్, వ్యవసాయ విస్తరణ అధికారులు, వసంత, సంతోశ్‌కుమార్ డ్రమ్ సీడర్ యంత్రాలను పూర్తి స్థాయిలో పరిశీలించారు. అనంతరం డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి సాగు చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో రవినాథ్ మాట్లాడుతూ యాసంగి వరి సాగు విధానం 10నుంచి 12కిలోల విత్తనాలతో పంటను సాగు చేయవచ్చన్నారు. రైతులకు కూలీల కొరతతో పాటు కూలీల ఖర్చును తగ్గించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యాచారం, జనవరి8: మండలంలోని మంథన్‌గౌరెల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని సుల్తాన్‌పూర్ 11కేవీ ఫీడర్‌లో చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా గురువారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మంథన్‌గౌరెల్లి గ్రామ పరిధిలో ఉన్న సుల్తాన్‌పూర్, మంచాల మండల పరిధిలోని శ్రీమంతగూడ పరిధిలోని వ్యవసాయ పొలాలకు ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన
మున్సిపల్ కమిషనర్

చేవెళ్ల రూరల్, జనవరి 8 : జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌ను శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ బుధవారం కలెక్టరేట్‌లో కలిశారు. ఈనెల 4, 5 తేదీల్లో నిర్వహించిన 'ఇస్తే మా'ను విజయవంతం చేసినందుకు కమిషనర్ శ్రీనివాస్‌ను అదనపు కలెక్టర్ అభినందించారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

షాద్‌నగర్‌టౌన్, జనవరి 8 : మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, కౌన్సిలర్ మాధురినందకిశోర్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను బుధవారం మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ ఆవిష్కరించారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, కౌన్సిలర్ నందీశ్వర్, నాయకులు వెంకటేశ్, అశోక్, సందీప్, రాధాకృష్ణ ఉన్నారు.

రాష్ట్రమహాసభలను జయప్రదం చేయాలి

ఇబ్రహీంపట్నంరూరల్, జనవరి 8 : సంగారెడ్డిలో జరిగే సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. బుధవారం ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో సీపీఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మాట్లాడుతూ జనవరి 25 నుంచి 28వరకు సం